క్లుప్తంగా

అందుబాటులో శనగ విత్తనాలు

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో జేజీ-11 రకం శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఓ జాదవ్ సాయికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. 25 కిలోల బస్తా ధర రూ.1875కు విక్రయిస్తున్నామని.. కావాల్సిన రైతులు ప ట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ జిరాక్స్‌లు తెచ్చి శనగ విత్తనాలను తీసుకెళ్లాలని కోరారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన



పరిశీలిస్తున్న తహసీల్దార్ లింగంమూర్తి

తానూరు: మండలంలోని ఎల్వి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను సోమవారం తహశీల్దార్ లింగం మూర్తి పరిశీలించారు. రెండు పోలింగ్ కేంద్రాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా పాఠశాలలో ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట ఎంపీవో మోహన్‌సింగ్, ప్రధానోపాధ్యాయుడు నరేందర్, ఆర్ఐ మోహన్‌సింగ్, కార్యదర్శి రవికుమార్ సిబ్బంది ఉన్నారు.

రేపు జిల్లాస్థాయి బేస్‌బాల్ ఎంపిక పోటీలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నవంబర్ 1న జిల్లా స్థాయి సీనియర్ మహిళా, పురుషుల బేస్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు బేస్‌బాల్ క్రీడాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కల్యాణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల్గిన క్రీడాకారులు 80088 24420 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నీలాయిపేటలో కార్డన్ సెర్చ్



స్వాధీనం చేసుకున్న వాహనాలతో సిబ్బంది

నిర్మల్‌రూరల్: మండలంలోని నీలాయిపేట గ్రామంలో సోమవారం నిర్మల్‌రూరల్ పోలీసులు, బీఎస్ఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. గ్రామంలో తనిఖీలు చేపట్టి.. సరైన పత్రాల్లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు భద్రత నిబంధనలపై వాహనదారుల కు అవగాహన కల్పించారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిర్మల్‌రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.


'3న సీఎం సభకు తరలిరావాలి'

తానూరు: భైంసాలో నవంబర్ 3న నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చూడాలని మాజీ ఎంపీపీ బొశెట్టి రాజన్న అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి, గోవింద్‌రామ్‌పటేల్, భీమ్‌పవార్, సాయినాథ్, పోశెట్టి, మౌలాఖాన్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామంలో సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకులంలో 8, 9, 10వ తరగతులకు గణితశాస్త్రం బోధించేందుకు ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ రమాకల్యాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ, బీఈడీ పూర్తి చేసినవారు అర్హులని.. వచ్చే నెల 3న సాయంత్రం 4గంటల్లోగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలలో డెమో తరగతులకు అభ్యర్థులు హాజరు కావాలని కోరారు. అర్హత, బోధన పద్ధతి ప్రకారం ఎంపిక చేస్తామని ఆమె పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

నిర్మల్‌టౌన్: నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో పెద్దఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎల్లపెల్లి గ్రామానికి చెందిన 200 మంది వివిధ పార్టీల నాయకులు అనంతపేట్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సయ్య మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేశ్, తిరుపతిరెడ్డి ఉన్నారు.

నిరుపయోగంగా ఆర్వోప్లాంట్లు

- పట్టించుకోని పాలకులు, అధికారులు
- నిర్వహణ మరిచిన పంచాయతీ, వీడీసీ సభ్యులు
- ఇబ్బంది పడుతున్న మూడు గ్రామాల ప్రజలు



తానూరు మండలం దాగాంలో నిరుపయోగంగా ఆర్వోప్లాంట్ షెడ్డు

తానూరు: రోగాల బారిన పడకుండా మండలంలోని దాగాం, సింగన్‌గాం, బెంబర గ్రామాల ప్రజలకు శుద్ధజలం అందించాలనే ఉద్దేశంతో 2008లో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్వో (రివర్స్ ఆస్మాసిస్) ప్లాంట్లు నిరుపయోగంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ భగీరథ జలం సైతం ఇక్కడి గ్రామాలకు అందడం లేదు. కలుషిత నీరు తాగి రోగాల బారిన పడుతున్నామని.. అధికారులు, పాలకులు స్పందించి ఆర్వో ప్లాంట్లకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

మూడు గ్రామాల్లో ఏర్పాటు..

తానూరు మండలంలో మొత్తం 31 పంచాయతీలున్నాయి. సుజలాం–సుఫలాం పథకంలో భాగంగా 2008లో మండలంలోని బెంబర గ్రామంలో రూ.6లక్షలు, దాగాంలో రూ.4.50లక్షలు, సింగన్‌గాంలో రూ.4లక్షలతో ప్రభుత్వం ఆర్వో(రివర్స్ ఆస్మాసిస్) ప్లాంట్‌లను నిర్మించి ప్రజలకు తాగునీటిని అందించే ప్రక్రియను అట్టహాసంగా ప్రారంభించారు.

సమస్య పరిష్కరించాలని వేడుకోలు

ఆర్వో ప్లాంట్ల ద్వారా శుద్ధజలం అందకపోవడంతో ఈ మూడు గ్రామాల ప్రజలు బోరు మోటారు ద్వారా వచ్చే నీరు తాగి రోగాల బారిన పడుతున్నారు. బెంబరలో మిషన్ భగీరథ జలం వస్తున్నా మళ్లీ న్యూకాలనీలో సరఫరా కాదు. మిగతా రెండు గ్రామాల్లో నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేసినా ఇంటింటికీ నీరు సరఫరా కావడం లేదు. కలుషిత నీరు తాగడం వలనే రోగాల బారిన పడుతున్నారని వైద్యాధికారులు తేల్చినా.. ఆర్వోప్లాంట్లకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

పట్టించుకోని పంచాయతీలు..

గ్రామాల్లో నిర్మించిన ఆర్వో ప్లాంట్ల నిర్వహణ బాధ్యతలను అధికారులు పంచాయతీ పాలకవర్గం, వీడీసీలకు అప్పగించారు. అయితే పంచాయతీ వారు ప్లాంట్ బాధ్యతలను కొందరు వ్యక్తులకు అప్పగించారు. వారు క్యాన్‌కు రూ.ఐదు రుసుం తీసుకుంటూ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు ప్లాంటు ద్వారా శుద్ధి చేసిన నీటిని అందించేవారు. అయితే వచ్చిన అరకొర నిధులతో ప్లాంట్ నిర్వహణ భారం అవడంతో సదరు వ్యక్తులు చేతులెత్తేశారు. బెంబర గ్రామంలో నీటి వసతి లేక నిరుపయోగంగా మారగా.. సింగన్‌గాం, దాగాం గ్రామాల్లో ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టలేదు.

సమస్య పరిష్కరించాలి



బెంబరలో ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంట్ నిరుపయోగంగా మారింది. దీంతో ప్రజలు బోరు నీరు తాగి రోగాల బారిన పడుతున్నారు. ప్రజలకు శుద్ధజలం అందడం లేదు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.
– మిలింద్, బెంబర

శుద్ధజలం అందిస్తాం

ఆయా గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంట్ల వివరాలను సేకరిస్తాం. పంచాయతీ శాఖ అధికారులతో మాట్లాడి ఆర్వో ప్లాంట్‌లకు వెంటనే మరమ్మతులు చేయించి వాటిని వినియోగంలోకి తీసుకొస్తాం. గ్రామీణ ప్రజలకు శుద్ధజలం అందించేలా చర్యలు తీసుకుంటాం.
– మోహన్‌సింగ్, ఎంపీవో

'అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్‌లో చేరిన సమత సుదర్శన్ సోమవారం శ్రీహరిరావును జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుదర్శన్ మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా.. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టాలని ప్రజలను కోరారు. నిర్మల్ అభ్యర్థి కోసం శ్రీహరిరావుని గెలిపించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు గడ్డం శ్రీనివాస్, దీక్షిత్, అజహర్, కొట్టే శేఖర్, అతిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

'అప్పుల తెలంగాణగా మార్చిన కేసీఆర్'

కుంటాల: బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చాడని ఉమ్మడి జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్ ఆరోపించారు. సోమవారం కుంటాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ముధోల్ కాంగ్రెస్ అభ్యర్థి భోస్లే నారాయణరావు పటేల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భోజారాం పటేల్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, సర్పంచ్ చంద్రకాంత్, దత్తురాం పటేల్, నాగారావు, యూనిస్, లక్ష్మణ్, రాజేశ్వర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శారదాదేవి నిమజ్జనం



దేవి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న మహిళలు

భైంసాటౌన్: పట్టణంలో సోమవారం శారదాదేవి విగ్రహ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల అనంతరం శారదాదేవి ఉత్సవాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా బ్రాహ్మణ, ఆర్య వైశ్యసంఘాల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలు ప్రతిష్ఠించి ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సోమవారం పలువురు మహిళలు, యువతులు అమ్మవారి విగ్రహాలను శోభాయాత్రగా తీసుకెళ్లి గడ్డెన్నవాగు ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



మామడ: రాయదారిలో దివ్యారెడ్డి ప్రచారం



నర్సాపూర్(జి): ఓటేయాలని నాయకుల ప్రచారం

మామడ: బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని పొన్కల్, దిమ్మదుర్తి, అనంతపేట్, చందారం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో నిర్మల్ ఎమ్మెల్యేగా ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

మంత్రి కోడలు ప్రచారం

మామడ మండలంలోని రాయదారిలో సోమవారం మంత్రి ఐకేరెడ్డి కోడలు దివ్యారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని భీమన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ హరిప్రియభాస్కర్‌రావు పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలోని ఆలూరు, గోపాల్‌పేట్, సోనాపూర్ గ్రామాల్లో సోమవారం ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి నాయకుడు అల్లోల మురళీధర్‌రెడ్డి, నల్ల వెంకట్రామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, రవీందర్‌రెడ్డి, చందు, మాణిక్‌రెడ్డి, నారాయణరెడ్డి ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): ముధోల్ ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు మండలంలోని బూరుగుపల్లి(జి)లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మేనిఫెస్టోను గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, కుమ్మరి భాస్కర్, బుచ్చన్న, ఖదీర్, శ్రావణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయాలు ప్రారంభం

నర్సాపూర్(జి): మండలంలోని నర్సాపూర్(జి), రాంపూర్ గ్రామాల్లో సోమవారం మండల ఇన్‌చార్జి రంజిత్‌రెడ్డి బీఆర్ఎస్ కార్యాలయాలను ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆ పార్టీ నాయకులు, మండలకేంద్రంతో పాటు రాంపూర్ గ్రామాల్లో బైక్ ర్యాలీ చేపట్టారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిన్న రామయ్య, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, రాంపూర్ మాజీ ఎంపీటీసీ నడిపాల్ల రవి, జీవన్‌రావు, సూర్యనారాయణ, ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొన్న అడ్డగింత.. నిన్న స్వాగతం

- బీఆర్ఎస్ నేతలకు బ్రహ్మరథం పట్టిన ఎడ్దూర్–పాట్‌పల్లి గ్రామస్తులు



నేతలకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

లోకేశ్వరం: మండలంలోని ఎడ్దూర్–పాట్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను ఈనెల 25న అడ్డుకున్నారు. కానీ సదరు నాయకులు సోమవారం మళ్లీ వెళ్లగా వారికి గ్రామస్తులు బ్రహ్మరథం పలికారు. గ్రామంలో ర్యాలీ అనంతరం జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, శ్యాంసుందర్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు భుజంగ్‌రావు, నాయకులు భోజన్న, హర్షముత్తన్న, గోవింద్‌రావు, లక్ష్మన్‌పటేల్, కపిల్, ముత్తగౌడ్, శేఖర్‌రెడ్డి, బండి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే పంట అమ్ముకోవాలి



కేంద్రం ప్రారంభిస్తున్న ఎంపీడీఓ సరోజ

సారంగపూర్: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఎంపీడీవో సరోజ అన్నారు. సోమవారం సారంగపూర్ మండలంలోని ఆలూరు గ్రామంలో ఆలూరు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,203, సన్నరకాలకు రూ.2,183 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు పంటను అమ్ముకొని మోసపోవద్దని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఓ రాజశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈఓ మల్లేశ్, రైతులు తదితరులు ఉన్నారు.

వేరుశనగ పంటల పరిశీలన



మాట్లాడుతున్న ఏఈవో అంబాజీ

సోన్: మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం గ్రామాల్లో వేరుశనగ పంటలను సోమవారం ఏఈఓ అంబాజీ పరిశీలించారు. పంటను రసం పీల్చే పురుగు ఆశిస్తుందని.. దీని నివారణకు ఇమిడిక్లోప్రైడ్ ఎకరాకు 100 మిల్లీలీటర్లను నీటితో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. లద్దె పురుగు నివారణకు విషపు ఎర కోసం ఐదు కిలోల వరిత వుడు, అర కిలోబెల్లం ఒకరోజు నానబెట్టి దానికి మోనోక్రోటోపాస్ 500 మిల్లీలీటర్లు కలిపి ఎకరం తోటలో సమానంగా చల్లి పురుగును నివారించుకోవచ్చునని వివరించారు. జక్క ఎర్రన్న, బట్టు పోశెట్టి, చిన్నయ్య, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేదకు అండగా జాన్సన్‌నాయక్



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంకర్ (ఫైల్)

కడెం: మండలంలోని దిల్దార్‌నగర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన మామిడిపెల్లి శంకర్‌కు గుండె ఆపరేషన్ చేయించి అండగా నిలిచారు ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్. శంకర్ కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా సర్పంచ్ బద్దెనపల్లి విజయస్టీఫెన్.. అతడి దీనస్థితిని జాన్సన్‌నాయక్, ఎమ్మెల్సీ దండె విఠల్ దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించి శంకర్‌ను హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేర్పించారు. రూ.3.40 లక్షల ఎల్‌వోసీతోపాటు ఆరోగ్యశ్రీ ద్వారా మరో రూ.1.60లక్షలు(మొత్తం రూ.ఐదు లక్షలు) మంజూరు చేయించారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయించి ఆదివారం డిశ్చార్జి చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ విఠల్, జాన్సన్‌నాయక్‌కు సర్పంచ్, శంకర్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

అటెన్షన్ ప్లీజ్.. రోడ్డు పక్కన ముప్పు



ఖానాపూర్: మండలంలోని దాసునాయక్‌తండా నుంచి బావాపూర్(ఆర్)కు వెళ్లే మార్గంలో రోడ్డుపై నిర్మించిన కల్వర్టు అధిక వర్షాలకు దెబ్బతింది. దీంతో రాకపోకలు సాగించే ట్రాక్టర్, లారీల వాహనదారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కల్వర్టు కారణంగా ఏదాదిగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని గ్రామస్తులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: అన్వర్, పీఆర్ ఏఈ, ఫోన్: 70937 47009

'బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి బీజేపీని గెలిపించాలి'



కడెంలో మాట్లాడుతున్న ఖానాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాథోడ్ రమేశ్



లోకేశ్వరం: గడ్‌చాందలో ప్రచారం చేస్తున్న ముధోల్ బీజేపీ అభ్యర్థి రామారావ్ పటేల్

కడెం: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి.. బీజేపీని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ప్రభారి అల్జపూర్ శ్రీనివాస్, నియోజకవర్గ అభ్యర్థి రాథోడ్ రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు, అయ్యన్నగారి భూమన్న, జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి, మండలాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: నియోజకవర్గంలో సదర్మాట్, కడెం ఆయకట్టు, డీ27, డీ28 పరిధిలోని ఆయకట్టు రైతుల సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంపీ, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాథోడ్ రమేశ్ అన్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆరెకటిక సంఘం, ఒడ్డెర సంఘం, మున్నూరుకాపు సంఘం సభ్యులు బీజేపీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహేందర్, సంతోష్, రాము, కిషన్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

తొమ్మిదేళ్లలో అభివృద్ధి శూన్యం

లోకేశ్వరం: తొమ్మిదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని.. మండలంలోని పిప్రి ఎత్తిపోతల పథకం, అర్లి వంతెన పనులు ప్రారంభించలేదని ముధోల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామారావ్ పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని గడ్‌చాంద గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపూర్‌కాండ్లీ వీడీసీ చైర్మన్ సతీశ్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మేకల రమేశ్, గంగారెడ్డి, సంతోష్, శ్రావణ్ బీజేపీలో చేరారు. వారికి రామారావు పటేల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. లోకేశ్వరం ఎంపీటీసీ సభ్యుడు జయసాగర్, భోజన్న, శ్రీధర్ ఉన్నారు.

భైంసాటౌన్: బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యమని.. ముధోల్ నియోజకవర్గంలో బీజేపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పవార్ రామారావు పటేల్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో సోమవారం బీజేపీలో చేరారు. గొల్లమాడకు చెందిన ఆత్మ డైరెక్టర్ సిందే అరవింద్ 200 మందితో కలిసి పార్టీలో చేరారు. బొశెట్టి విజయ్‌కుమార్, కాల్వ లింగన్న, సురేశ్, శేఖర్ తదితరులు ఉన్నారు. లోకేశ్వరం మండలం రాజురాకు చెందిన ఒరికే నర్సవ్వ, పోతన్న, దాసరి ప్రవీణ్, అంజగౌడ్, సరస్వతితోపాటు 200 మంది బీజేపీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కుంటాల: మండలంలోని రాజాపూర్ శివారులో సోమవారం బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రాజేశ్‌బాబు, డాక్టర్ సతీష్ పవార్, జీవి రమణారావు, రవి, గోపాల్ సర్డ, రమేశ్‌గౌడ్, పార్టీ మండల కన్వీనర్ గుద్దే టి నర్సయ్య, ఎంపీటీసీ కట్ట రవి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ బీజేపీ ప్రచారం



సోన్‌లో ప్రచారం చేస్తున్న కవితారెడ్డి, నేతలు

సోన్: మండల కేంద్రంలో బీజేపీ అభ్యర్థి ఏ లేటి మహేశ్వర్‌రెడ్డి సతీమణి కవితారెడ్డి సోమవారం గడపగడప కూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందిందని.. ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటేసి మహేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో హరీశ్‌రెడ్డి, జక్క రాజేశ్వర్, అమృత్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.